బీఆర్ఎస్ పార్టీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాన్సువాడ, మార్చి 1 : బాన్సువాడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ డైరీ, క్యాలెండర్‌ను నాయకులు శనివారం ఆవిష్కరించారు. మున్సిపాల్ మాజీ వైస్‌చైర్మన్ షేక్ జుబేర్ పార్టీ కార్యకర్తలకు డైరీ, క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో సమస్యలు, అవినీతికి సంబంధించిన విషయాలు డైరీలో రాసి తెలంగాణ భవన్‌లో అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాచీన చరిత్రను వెలికి తీయాలి

మాట్లాడుతున్న యూజీసీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ శివరాజ్

కామారెడ్డి, మార్చి 1 : ప్రాచీన చరిత్రను వెలికితీసే సమయం ఆసన్నమైనదని భారతీయ శిక్షణ మండల్ రాష్ట్ర అధ్యక్షుడు, యూజీసీ మాజీ సభ్యుడు, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ శివరాజ్ అన్నారు. భారతీయ శిక్షణ మండల్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్‌కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నూతన జాతీయ విద్యా విధానం 2020, పరిశోధకులు నిర్వర్తించాల్సిన కర్తవ్యం అనే అంశంపై శనివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివరాజ్ హాజరై మాట్లాడారు. నూతన విద్యావిధానం అత్యంత అవసరమైన పాలసీ అని అన్నారు. రానున్న రోజుల్లో ఈ విద్యా విధానాన్ని అన్ని రాష్ట్రాల్లో అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా సమూలమైన మార్పుల కోసం భారతీయ శిక్షణ మండల్ ఆధ్వర్యంలో నూతన పోకడలు, గతంలో భారతదేశం ప్రపంచానికి అందించిన విషయాలను సమగ్ర అధ్యాయనం చేస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మధుకర్, ఆర్‌కే కళాశాల ప్రిన్సిపాల్ దత్తాత్రి, డీన్ నవీన్ కుమార్, జిల్లా ప్రతినిధులు సతీశ్, పూర్ణ, పోతన్న, దేవరాజ్, స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కన్వీనర్ రాహుల్ కుమార్, సంతోష్ గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, మార్చి 1 : పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. పట్టణంలోని హైదరాబాద్, నిజాంసాగర్ రోడ్లలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను కలెక్టర్ శనివారం పరిశీలించారు. పట్టణంలో నిరంతరం పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, మురికి కాలువల్లో ఉన్న చెత్తను తొలగించాలని సూచించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు, చెట్లకు ప్రతి రోజూ నీటిని పోయాలన్నారు. పబ్లిక్ టాయిలెట్లు శుభ్రంగా ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్వేజ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదవుతోపాటు ఫిజికల్ ఫిట్నెస్ ఉండాలి

భిక్కనూరు, మార్చి 1 : చదవుతోపాటు విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్ అవసరమని కలెక్టర్ ఆశీష్ స్వంగాన్ అన్నారు. భిక్కనూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం రోజు రాత్రి బస చేసిన కలెక్టర్ శనివారం ఉదయం 6 గంటలకు విద్యార్థులతో కలిసి యోగాలో పాల్గొన్నారు. ప్రతిరోజూ విద్యార్థులకు యోగా చేయించాలని, వివిధ గేమ్స్ ఆడించాలని సూచించారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఐఐటీలో సీటు సాధించాలని సూచించారు. కల్టెకర్‌తోపాటు ప్రిన్సిపాల్ రఘు ఉన్నారు. అనంతరం భిక్కనూరులో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. జాతీయ రహదారి పక్కన ఉన్న దాబా హోటల్ వద్ద చెత్తను తొలగించాలన్నారు. పల్లె పకృతి వనాన్ని పరిశీలించి, చెట్లకు నీళ్లు పోయాలని సూచించారు. రోడ్డు పక్కన ఉన్న చెట్లకు కలెక్టర్ నీళ్లు పోశారు. తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, ఈవో మహేశ్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

కామారెడ్డి, మార్చి 1 : ఇంటర్ వార్షిక పరీక్షలు మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 5 నుంచి 25వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 38 కేంద్రాల్లో 18,469 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఇందులో మొదటి సంవత్సరంలో 8,743 మంది, ద్వితీయ సంవత్సరంలో 9,726 మంది పరీక్షలకు హాజరు అవుతారని తెలిపారు. విద్యార్థులను నిశితంగా పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి పంపించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఇంటర్మీడియెట్ విద్యాశాఖాధికారి షేక్ సలాం, పరీక్షల విభాగం అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలి

మాట్లాడుతున్న ఎంఈవో దేవేందర్‌రావు

మాచారెడ్డి, మార్చి 1 : విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలని ఎంఈవో దేవేందర్‌రావు అన్నారు. మండలంలోని లచ్చాపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను శనివారం సందర్శించారు. ప్రతి విద్యార్థికి కనీస అభ్యాసన సామర్థ్యాలు వచ్చేలా విద్యాబోధన చేయాలని అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు, సీఆర్పీ నరేశ్ పాల్గొన్నారు.

యూజీసీ మాజీ సభ్యుడికి సన్మానం

యూజీసీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ శివరాజ్‌ను సన్మానిస్తున్న డాక్టరేట్స్ అసోసియోషన్ ప్రతినిధులు

భిక్కనూరు, మార్చి 1 : తెలంగాణ విశ్వవిద్యాలయం సౌత్ క్యాంపస్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమానికి విచ్చేసిన యూజీసీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ శివరాజ్‌ను టీయూ డాక్టరేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఆయనను కలిసిన వారిలో డాక్టరేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ సంతోష్‌గౌడ్, డాక్టర్ రాహుల్‌కుమార్, డాక్టర్ యాలాద్రి, ఇంద్రకరణ్, నారాయణ, శ్రీమాత, సునీత, నిరంజన్, రమేశ్, కనకయ్య, దిలీప్, శ్రీకాంత్ తదతరులు ఉన్నారు.

బండెనక బండికట్టి..

బాన్సువాడ రూరల్, మార్చి 1 : చెరుకు పంట నరికివేత ముగియడంతో చెరుకు కొట్టేందుకు వచ్చిన వలస గిరిజన కూలీలు ఎడ్ల బండ్లపై తమ సొంతూరికి తిరుగు ప్రయాణం అయ్యారు. కామారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల్లో సాగుచేస్తున్న చెరుకు కొట్టేందుకు నారాయణ్‌ఖేడ్, కంగ్టీ ప్రాంతాల నుంచి రెండు నెలల క్రితం గిరిజన రైతులు ఎడ్ల బండ్లపై జిల్లాకు వచ్చారు. చెరుకు పంట కొట్టడం పూర్తికావడంతోపాటు షుగర్ ఫ్యాక్టరీల్లో క్రషింగ్ నిలిపి వేయడంతో వారు తిరిగి తమ సొంతూరుకు వెళ్తున్నారు. 30 ఎడ్ల బండ్లపై కుటుంబీకులతో కలిసి వెళ్లారు. బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్ట వద్ద వారిని పలకరించగా చెరుకు కొట్టే సీజన్ ముగియడంతో తమ ఊరికి వెళ్తున్నామని కూలీలు పేర్కొన్నారు.

అక్రమ తవ్వకాలపై చర్యలు

నస్రుల్లాబాద్, మార్చి 1 : బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామ శివారులో శనివారం అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. మొరం తవ్వకాలు చేపడుతున్న జేసీబీకి రూ.5వేలు, టిప్పర్‌కు రూ.5వేల జరిమానా విధించినట్లు తహసీల్దార్ లత తెలిపారు.

ధర్నాను విజయవంతం చేయాలి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సభ్యులు

కామారెడ్డి, మార్చి 1 : కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన యూపీఎస్‌ను బలవంతంగా ప్రభుత్వం ఉద్యోగులపై రుద్దడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు కుంట ఎల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ధర్నాకు సంబంధించిన పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యూపీఎస్‌పై యుద్ధభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యుడు చంద్రశేఖర్, జిల్లా బాధ్యులు సునిల్, అనిల్ పటేల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

మాచారెడ్డి, మార్చి 1 : విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని లచ్చాపేట గ్రామశివారులో శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై అనిల్ తెలిపిన వివరాల ప్రకారం.. గజ్యానాయక్‌తండాకు చెందిన లావుడ్యా పోరలి(45) లచ్చాపేట శివారులో ఉన్న గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన జక్కుల దేవేందర్ పంట పొలానికి శుక్రవారం రాత్రి వెళ్లింది. అక్కడ పొలాల వద్దకు అటవీ జంతువులు రాకుండా కట్టిన విద్యుత్ వైర్లకు తగిలి మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

హత్య చేశారని బంధువుల ఆరోపణ

దేవేందర్ పంట పొలం వద్దకు పిలిపించుకొని కావాలనే హత్య చేశాడని పోరలి బంధువులు శనివారం మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. వారిని కామారెడ్డి రూరల్ సీఐ రామన్, ఎస్సై అనిల్ సముదాయించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని బంధువులు డిమాం డ్ చేశారు. అంతకు ముందు ఘటనా స్థలంలో పోరలి మృతదేహాన్ని కామారెడ్డి ఏఎస్పీ చైతన్యారెడ్డి పరిశీలించారు. దర్యాప్తు వేగంగా చేపట్టాలని ఆదేశించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

మద్నూర్, మార్చి1:మండలంలోని కోడిచిర గ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఐదు లక్షల రూపాయల నిధులతో రోడ్డు పనులు ప్రారంభించినట్లు చెప్పారు. గ్రామంలో అందరం కలిసికట్టుగా అభివృద్ధికోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు హన్మాండ్లుస్వామి, విఠల్ గురూజీ, హన్మంత్‌యాదవ్, సంతోష్, నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ రికార్డుల తనిఖీ

రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

నాగిరెడ్డిపేట, మార్చి1: మండలంలోని బంజారాతండా గ్రామ పంచాయతీని శనివారం ఎంపీడీవో ప్రభాకర్ సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. నెల రోజులు చేపట్టిన అభివృద్ధి పనులు, జమాఖర్చులను పరిశీలించారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామ కార్యదర్శి మమతకు సూచించారు. ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని మురుగుకాలువ, పల్లెప్రకృతివనం, నర్సరీని తనిఖీ చేశారు.

జీవన వికాసంపై

అవగాహన కలిగి ఉండాలి

అవగాహన కల్పిస్తున్న ఇంపాక్ట్ సంస్థ స్పీకర్ రమేశ్ చైతన్య

లింగంపేట, మార్చి 1: ప్రతి విద్యార్థి జీవన వికాసంపై అవగాహన కలిగి ఉండాలని ఇంపాక్ట్ సంస్థ స్పీకర్ రమేశ్ చైతన్య అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి క్రమశిక్షణ, అలవాట్లు, నడవడిక, సంస్కృతి సాంప్రదాయాలు, విలువలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వ్యసనాలకు బానిసలుగా మారితే జీవితంలో కష్టాలు తప్ప సుఖాలు ఉండవని పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి విద్యాభివృద్ధికి బాటలు వేసుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సమావేశంలో ఎంఈవో షౌకత్ అలీ, ఉపాధ్యాయులు గంగాధర్, సూర్య, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్‌కాల్ తో రైతులను ఆదుకున్న ట్రాన్స్‌కో ఎస్ఈ

● మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ ఫోన్ చేయడంతో స్పందించిన ట్రాన్స్‌కో ఎస్ఈ

రామారెడ్డి, మార్చి1: ఆరుగలం కష్టపడి పంట పండించుకొనే రైతులకు రబీలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుండడం, దాని స్థాయి పెంచాలని అధికారులకు మొరపెట్టుకున్నా స్పందించలేదు. చివరికి మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ స్పందించి ట్రాన్స్‌కో ఎస్ఈకి ఫోన్ చేసి రైతుల అవస్థలు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను అందించారు. దీంతో గ్రామ రైతులు అధికారిని కలిసి సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. రైతులు తెలిపిన ప్రకారం.. మోషంపూర్ శివారులో ఎస్ఎస్3 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నది. దానిపై 15 మంది రైతులకు చెందిన మోటార్లు ఉన్నాయి. దీంతో తరుచూ అది కాలిపోతుండడంతో పంటలు ఎండిపోతున్నాయి. స్థానిక ట్రాన్స్‌కో ఏఈ, డీఈ ఈని ఎన్ని పర్యాయాలు అడిగినా స్పందించలేదు. దీంతో మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ వద్దకు వెళ్లి విషయం చెప్పడంతో..ఆయన ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రావణ్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పంటలు ఎండిపోతున్న ఫొటోలు వాట్సాప్ చేశారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మండలానికి పంపించారు. కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే ట్రాన్స్‌ఫార్మరు గ్రామానికి చేరుకోవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఎస్ఈ శ్రావణ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రావణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్, రైతులు

మాదిగ అమరులకు నివాళి

ఎల్లారెడ్డి అంబేద్కర్ చౌరస్తా వద్ద అమరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 1: ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం మాదిగ అమరులకు సంస్మరణ దినం ఘనంగా నిర్వహించి, నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా పర్యవేక్షకుడు మంథని సామ్యెల్ మాదిగ మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం రిజర్వేషన్లలో ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కంతి పద్మారావు, రామగల్ల శివానందం, పౌలయ్య, సాయిలు, పర్వయ్య, మానయ్య, ఎల్లుబాబు, అరవింద్, నరేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను వృథాకానివ్వం..

రామారెడ్డి, మార్చి1: ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను వృథా కానివ్వమని ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు పెనుగూర్తి రాజనర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు కస్తూరి శైలజ, నాయకులు లావణ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ టౌన్, మార్చి 1 : బాన్సువాడలోని బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద మాదిగల అమరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పర్యవేక్షకుడు మంథని సామ్యేల్ మాదిగ, దండోర సంఘ నాయకులు పాల్గొన్నారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి, మార్చి 1 : మాచారెడ్డిలో మాదిగ అమరవీరుల సంస్మరణసభను నిర్వహించారు. కార్యక్రమంలో మాదిగల ఐక్యవేదిక మండలాధ్యక్షుడు పోదర్ల రాంచంద్రం, ప్రధాన కార్యదర్శి సత్యం, బాబు, రమేశ్, దేవయ్య, రాజెల్లయ్య, అరవింద్, రమేశ్, నర్సింహులు,వెంకటరమణ పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలించిన ఎంపీవో

విద్యార్థులతో పాఠాలు చదివిస్తున్న ఎంపీవో ప్రకాశ్

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 1: మండలంలోని సోమిర్యాగడితండా పాఠశాలను శనివారం ఎంపీవో ప్రకాశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు చెట్లతో కూడి ఆహ్లాదకరంగా, పరిశుభ్రంగా ఉండడంతో ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులతో ఇంగ్లిషు, తెలుగు పాఠాలను చదివించారు. కూడికలు, భాగహారం, గుణకారం, తీసివేతలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి చదువు అందించాలని సూచించారు. ఆయనతో పాటు హెచ్ఎం మల్లిబాబు, ఉపాధ్యాయుడు హరినాథ్‌రెడ్డి తదితరులున్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల వితరణ

విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయుడు

గాంధారి, మార్చి 1: మండలంలోని గౌరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య శనివారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీహరి మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాములు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వంజరి శంకర్, ఉపాధ్యాయులు సత్యం, ఉమకాంత్, బాపూరావు పాల్గొన్నారు.

జుక్కల్ మండలంలోని హంగర్గ గ్రామంలో..

హంగర్గ గ్రామంలో విద్యార్థులకు పలీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులు

బిచ్కుంద, మార్చి 1 : జుక్కల్ మండలంలోని హంగర్గ గ్రామంలో యూత్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు మారుతి, బాలాజి, జాదవ్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, NARESH THALLALPALLY, S/o. RAJESHAM THALLALPALLY, R/o. H.No. 5-6-245/1, Ngos Colony, Kamareddy, Town & District-503111 T.S., I have changed my name as NARESH TALLAPALLY S/o. RAJESHAM TALLAPALLY
NTZ- 338345

CHANGE OF NAME

★I, RAJESHAM THALLALPALLY, S/o. RAJALINGAM THALLALPALLY, R/o. H.No. 7-72, Ramayampet Mdl, VTC: Dongala Dharmaram, Dist.Medak-502102 T.S., I have changed my name as RAJESHAM TALLAPALLY
NTZ- 338345

CHANGE OF NAME

★I, HEMALATHA THALLALPALLY, W/o. NARESH THALLALPALLY, R/o. H.No. 5-6-245/1, Ngos Colony, Kamareddy, Town & District-503111 T.S., I have changed my name as HEMALATHA TALLAPALLY W/o. NARESH TALLAPALLY
NTZ- 338345

CHANGE OF NAME

★I, BHAGYAMMA THALLALPALLY, W/o. RAJESHAM THALLALPALLY, R/o. H.No. 7-72, Ramayampet Mdl, VTC:Dongala Dharmaram, Dist.Medak-502102 T.S., I have changed my name as BHAGYAMMA TALLAPALLY W/o. RAJESHAM TALLAPALLY
NTZ- 338345

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్ : 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

భవన నిర్మాణానికి

స్థల పరిశీలన

మోతెలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

లింగంపేట, మార్చి 1: మండలంలోని మోతె గ్రామ శివారులో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించినట్లు తహసీల్దార్ రాజా నరేందర్‌గౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణం కోసం 20 ఎకరాల భూమిని గుర్తించామని, శనివారం పరిశీలించామని తెలిపారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ కిరణ్, సర్వేయర్ గోపి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ నగేశ్ తదితరులు ఉన్నారు.

తాండూర్ నర్సరీ పరిశీలన

నాగిరెడ్డిపేట, మార్చి1: మండలంలోని తాండూర్ పంచాయతీని డీఎల్పీవో సురేందర్ శనివారం సందర్శించి నర్సరీని పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న సైన్స్ పేయిర్‌ను సందర్శించారు.

తాండూర్ నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్పీవో సురేందర్

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ఎల్లారెడ్డి మోడల్‌స్కూల్‌లో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 1: విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఎంఈవో వెంకటేశం అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్‌స్కూల్‌లో శనివారం నిర్వహించిన వార్షికోత్స కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పాఠశాల హెచ్ఎం గాంధీ, ఉపాధ్యాయులు ఎంఈవోను సన్మానించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జహంగీర్, ఉపాధ్యాయులు ప్రియదర్శిని, లక్ష్మణ్‌సింగ్, బలవంతరావు, విద్యారమణ తదితరులు పాల్గొన్నారు.